582) సామంతం / కాపీ

ప॥ ఇన్నిటా జాణవైతే నేమాయను। పన్ని చెఱకున బండు పండినట్టె ఆయను॥

చ॥ అందరును మనవారె అంగనలు నీకు నేడు। యెందరు చుట్టాలయిన నేమాయను।
అందుకుగా నిజాలేల అమర జెప్పగ నేల। ఇందులోనే వుప్పాలికి ఇనుమడి ఆయను॥

చ॥ పనికి వచ్చిన వారె పాయపు వారెల్ల నీకు। యెనతురు గాక అందు కేమాయను।
వెనక ముందెంచనేల వెఱపులు మరియేల। ఘనముగ బాలు నీరు గలసి నట్టాయను॥

చ॥ తగినట్టి మేన వారే దండనున్న వారెల్ల। యెగ సక్కె లిందుకేల యేమాయను।
నగుతా శ్రీవెంకటేశ నన్ను గూడితి విప్పుడు। చిగురు తంగేటి జున్ను చేరినట్టె ఆయను॥